మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 26.6.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 16 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 01 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి

బుధవారం, సూర్యోదయం: 5-44, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం గ్రీష్మ రుతువు జ్యేష్ఠ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి రాత్రి 8-55 వరకు. నక్షత్రం: ధనిష్ఠ పగలు 1-05 వరకు. వర్జ్యం: రాత్రి 7-51 నుంచి రాత్రి 9-21 వరకు. రాహుకాలం: పగలు 12-18 నుంచి పగలు 1-57 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-52 నుంచి పగలు 12-45 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 4-21 నుంచి మర్నాడు ఉదయం 6-21 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


**నీట్‌లో మరో స్కామ్!**

మారుమూల కేంద్రాల్లో మాయాజాలం!

మొదటిసారి రాస్తే లక్షల్లో ర్యాంకులు

రెండోసారి వేలల్లోకి..




› 10

**దేశ సమైక్యతే పరమావధిగా.. బీఎన్ఎస్2**

భారతీయ న్యాయ సంహిత -2023పై విశ్లేషణ

# కరెంట్‌పై కమిషన్ చెల్లదు

## జస్టిస్ నరసింహారెడ్డికి విచారణార్హత లేదు.. హైకోర్టులో కేసీఆర్ పిటిషన్

- జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయండి
- న్యాయసూత్రాలకు విరుద్ధంగా కమిషన్ ఏర్పాటు
- విచారణకుముందే నిర్ణయానికి వచ్చిన చైర్మన్
- అది సమర్పించబోయే నివేదికపై అనుమానాలు
- విద్యుత్తుపై విచారించే పరిధి ఎస్ఈఆర్సీకి మాత్రమే
- గుజరాత్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇదే
- హైకోర్టులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిటిషన్

**విచారణకు రావాలని కేసీఆర్‌కు కమిషన్ మరో లేఖ**

హైదరాబాద్, జూన్ 25 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు వ్యవహారాలపై హైకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి ఎల్ నరసింహారెడ్డి సారథ్యంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కమిషన్ ఎదుట విచారణకు హాజరుకావాలని కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని కూడా ఆయన సవాల్ చేశారు. కమిషన్ విచారణను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కమిషన్ ఏర్పాటు చట్ట వ్యతిరేకమని తుది తీర్పు వెలువరించాలని విజ్ఞప్తిచేశారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ల నిర్మాణాలు, ఛత్తీస్‌గఢ్‌తో ఎంఓయూ, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల (పీపీఏ)పైవిచారణకు రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటుచేయడం చట్ట వ్యతిరేకమని వెల్లడించాలని కోరారు. ఈ వ్యాజ్యంలో విద్యుత్తు శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్‌తోపాటు జస్టిస్ ఎల్ నరసింహారెడ్డిని వ్యక్తిగత ప్రతివాదిగా పేర్కొన్నారు. ఈ పిటిషన్‌కు హైకోర్టు నంబర్ కేటాయించాల్సి ఉన్నది. కాగా, జస్టిస్ నరసింహారెడ్డిని వ్యక్తిగత ప్రతివాదిగా › 2వ పేజీలో



మంగళవారం ఎర్రవల్లిలో తనను కలిసిన ఎమ్మెల్యేలతో ముచ్చటిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, మాగంటి గోపీనాథ్, మాధవరం కృష్ణారావు, ప్రకాశ్‌గౌడ్ తదితరులు

# తగ్గేదే లే!.. పోతేపోనీ!!



హైదరాబాద్‌లో తన ఇంటివద్ద ఆవేశంగా విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, వెనుక ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు గుసగుసలు

కాంగ్రెస్ పార్టీ విధానానికి, పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రవచనాలకు విరుద్ధంగా తెలంగాణలో ఫిరాయింపులను ప్రోత్సహించడంపై పార్టీ ఎమ్మెల్సీ, సీనియర్ నేత జీవన్‌రెడ్డి తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. అవసరం లేకున్నా ప్రత్యర్థి పార్టీల ఎమ్మెల్యేలను పార్టీ మార్పించడం అనైతికమని, ఇది కాంగ్రెస్ ప్రవచించిన పాంచ్ న్యాయ్ సిద్ధాంతానికి వ్యతిరేకమని ఆయన కుండబద్దలు కొట్టారు. బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌ని చేర్చుకోవడంపై ఆగ్రహంతో ఉన్న జీవన్‌రెడ్డి ఈ విషయంలో వెనక్కితగ్గే సమస్యేలేదని తేల్చిచెప్పారు. రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా చర్చలు జరుపుతున్నా, ఏకంగా కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ స్వయంగా ఫోన్ చేసి నాలుగైదు సార్లు మాట్లాడినా జీవన్‌రెడ్డి తన వాదనకే కట్టుబడి ఉన్నట్టు ఆయన సన్నిహితులు చెప్పారు. ఇది పదవుల సమస్యకాదని, ఇది విలువల సమస్య అని, తనకు మాట మాత్రమైనా చెప్పకుండా తన నియోజకవర్గానికి చెందిన ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేను కాంగ్రెస్‌లో చేర్చుకోవడం తనను అవమానించడమేనని, ఈ విషయంలో రాజీపడే సమస్యేలేదని జీవన్‌రెడ్డి చెప్పినట్టు సన్నిహితులు పేర్కొన్నారు.

జీవన్‌రెడ్డి పట్టుదల చూస్తుంటే రాజీనామా చేయడం ఖాయమని వారు వ్యాఖ్యానించారు. మంగళవారమే రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నప్పటికీ శాసన మండలి అధికారులను అందుబాటులో లేకుండా చేయడంపై కూడా జీవన్‌రెడ్డి మండిపడుతున్నట్టు తెలిసింది. మరోవైపు జీవన్‌రెడ్డిని సముదాయించడానికి వచ్చిన మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు ఏం చేయాలో తెల్వక తలలు పట్టుకున్నారు. ఇటు కాంగ్రెస్‌ను కష్టకాలంలో కాపాడిన ఒక సీనియర్ నేతకు అన్యాయం, అటు పార్టీ పరువు ప్రతిష్ఠల నడుమ మంత్రులు మింగలేని, కక్కలేని పరిస్థితిలో చిక్కుకున్నారు. ఈ వ్యవహారం ఇక్కడితో ఆగకపోవచ్చని భట్టి, శ్రీధర్ బాబు మాట్లాడిన మాటలు సంకేతాలిచ్చాయి.

జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ నేతకు హామీలు ఇచ్చే స్థాయిలో తాములేమని శ్రీధర్‌బాబు పేర్కొనగా, కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ నాయకులే కారణమని, వాళ్లకు ఇబ్బంది కలిగితే తమలాంటి సీనియర్లందరికీ ఇబ్బంది కలిగినట్టేనని భట్టి తనదైన శైలిలో గుంభనంగా వ్యాఖ్యానించారు. సీనియర్ నాయకులను కోల్పోయే స్థితిలో తమ పార్టీ లేదని కూడా ఆయన తేల్చిచెప్పారు. జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు ఒకవైపు కాంగ్రెస్ మంత్రులు అష్టకష్టాలు పడుతుంటే మరోవైపు ముఖ్యమంత్రి శిబిరం నుంచి మాత్రం భిన్నమైన సంకేతాలు లీకవుతున్నాయి. ఉంటే ఉండనీ, పోతే పోనీ అన్న తరహాలో ఆ శిబిరం నుంచి సిగ్నల్స్ అందుతున్నట్టు పార్టీలోని విశ్వసనీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## పట్టువీడని జీవన్‌రెడ్డి

- పనిచేయని బుజ్జగింపులు.. రిజైన్‌కే మొగ్గు
- కాంగ్రెస్ పార్టీని వీడుతానంటూ సంకేతాలు › 3
- అవమానంపై ఆవేదన.. తాడోపేడోకు సిద్ధం
- సీనియర్లు మనస్తాపానికి గురైతే మాకూ బాధే
- జీవన్‌రెడ్డిలాంటి వారి వల్లే అధికారంలోకి: భట్టి



ఢిల్లీలో పార్లమెంట్ ఆవరణలో మంగళవారం ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ, ప్రియాంకగాంధీని కలిసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## మనకు నష్టమేమీ లేదు

- ఆయన పోతే గవర్నమెంట్ ఏమైనా కూలిపోతదా!
- అటువంటి వారిని వదిలించుకోవడమే మేలు
- వినుకుంటూపోతే మరికొంతమంది మోపైతరు › 3
- మంత్రులతో రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యనేత వ్యాఖ్య
- సీనియర్లను విస్మరించడంపై మంత్రుల అసహనం





## రాళ్లతో ఎవర్ని కొట్టాలి

- అప్పుడు నీతులు.. ఇప్పుడు నీతిమాలిన పనులా?
- ఫిరాయింపులతో రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారు
- ముఖ్యమంత్రి రేవంత్‌పై కేటీఆర్ ఘాటు విమర్శ

**వేటు పడేవరకు వదిలేదే లేదు**

వారిని అనర్హులుగా ప్రకటించాల్సిందే: జగదీశ్‌రెడ్డి › 3



## తడిబట్టలతో కౌశిక్‌రెడ్డి ప్రమాణం

- నా నిజాయితీ నిరూపించుకున్న.. నీ సంగతేంది?
- ఫ్లైయాష్ స్కాంపై మంత్రి పొన్నంకు ఎమ్మెల్యే ప్రశ్న
- టీటీడీ వెంకన్న గుడిలో ప్రమాణం చేయాలని సవాల్
- కాంగ్రెస్ కార్యకర్తల దౌర్జన్యం.. పోలీసుల లాఠీచార్జి
- వీణవంకలో కౌశిక్‌రెడ్డి గృహనిర్బంధం › 13

## మరో నేతన్న ఆత్మహత్య

- ఉపాధిలేక.. పోషణభారమై బలవన్మరణం
- నాలుగు రోజుల్లో సిరిసిల్లలో ఇద్దరి మృతి › 14
- **నేతన్నల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా: తుమ్మల**



జడ్పీటీసీ మహిపాల్‌తో వాగ్వాదానికి దిగిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి

## కల్యాణలక్ష్మి చెక్కులిచ్చిన సీఎం సోదరుడు

- ఏ అర్హతతో చెక్కులు పంపిణీ చేస్తున్నరు?
- తిరుపతిరెడ్డి తీరుపై జడ్పీటీసీ మండిపాటు
- సీఎం ఇలాకాలో 6 నెలలుగా ఇదే పోకడ › 3

## భూముల విలువ 50శాతం పెంపు!

- మార్కెట్ విలువలో సగం వరకు పరిమితి
- సీఐజీ కార్యాలయానికి చేరిన నివేదికలు
- నేడు సమీక్ష నిర్వహించే అవకాశం › 14
- పెంపుపై పునరాలోచనలో ప్రభుత్వం?

**50 ఏండ్లలో తొలిసారి**


## లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక

- ఓం బిర్లా, సురేశ్ మధ్య పోటీ
- డిప్యూటీ పోస్టు ఇవ్వాలన్న విపక్షం.. ఒప్పుకోని ఎన్డీయే
- అభ్యర్థిని నిలిపిన ప్రతిపక్షం

› 10

## 4 నుంచి ఎప్‌సెట్ కౌన్సెలింగ్

అఫిలియేషన్ల జారీలో అలసత్వంతో మారిన తేదీ › 8






- పండుటాకుల సూటి ప్రశ్న



## 4 వేల పింఛన్ ఇంకెప్పుడు?

పింఛన్ రూ.4వేలకు పెంచకపోవడం, పెన్షన్‌ను సమయానికి ఇవ్వకపోవడంపై పండుటాకులు రోడ్డెక్కారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పాతబస్టాండ్ సమీపంలో వృద్ధులు రాస్తారోకో చేపట్టారు. ధర్నాతో వాహనాలు నిలిచిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పింఛన్ సమయానికి రావడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కేసీఆర్ హయాంలో ప్రతినెలా మొదటివారంలో అందేదని వారు గుర్తుచేసుకున్నారు.



**పింఛన్లు పెంచకుంటే ఉద్యమం**

- జూలైలో విడతల వారీగా ఆందోళన › 13
- కేసీఆర్‌తో కలిసి సర్కారుపై పోరుబాట
- బీజేపీ, సీపీఐ, సీపీఎంనూ ఆహ్వానిస్తాం
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ వెల్లడి

## ఐటీ కట్టినా భరోసా ఇవ్వాల్సిందే

- **అతిగా కోతలొద్దు.. పెట్టుబడిసాయం ఆలస్యమవ్వొద్దు**
- **రైతు భరోసాను 10 ఎకరాలకు పరిమితం చేయండి**
- **రుణమాఫీ చేయాలి.. దొడ్డు వడ్లకూ బోనస్ ఇవ్వాలి**
- **కరెంట్ కోతలను ఆపండి.. తుమ్మలకు రైతుల సూచన**
- **కౌలు రైతులకు సాయంపై భిన్నాభిప్రాయాలు** › 14

## మా ఓపిక నశించింది

- సమస్యలను తక్షణమే పరిష్కరించండి
- కొత్త ప్రభుత్వమనే ఇన్నాళ్లు వేచిచూశాం
- ఒకటోతేదీన జీతాలు రాజ్యాంగ హక్కు
- మిగతా హామీలు ఎప్పుడు నెరవేరుస్తరు?
- సమస్యలు పరిష్కరించకుంటే పోరుబాటే
- ఉమ్మడి పోరాటానికి కార్యాచరణ సిద్ధం
- ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ జగదీశ్వర్



› 14

## 200 రోజుల్లో 28,000 కోట్ల అప్పు

**ఇది రేవంత్ సర్కారు ఘనత.. కొత్త ప్రాజెక్టు లేదు.. పెద్ద పథకం అమలూ లేదు** › 8

# పోలీస్ ఫెయిల్

- **పెరుగుతున్న క్రైంరేట్.. నెలవారీ సమీక్షలు మాయం**
- **రాజధానిలో ఒక్కరోజే 5 హత్యలు.. జూన్‌లో 26!**
- **ఏసీబీ సోదాల్లో 35 మంది పోలీసుల పట్టివేత**
- **ఇప్పటికి 30మందికి పైగా సీఐ, ఎస్సైల సస్పెన్షన్**
- **ఆరునెలల్లోనే మూడునాలుగు చోట్ల మతకలహాలు**
- **సైబర్‌క్రైంలో రాష్ట్రంలో రోజుకు రూ. 5 కోట్లు దోపిడీ**
- **వరుసగా విఫలమవుతున్న ఇంటెలిజెన్స్ వ్యవస్థ**
- **గంటల్లోకి వెళ్లిన డయల్ 100 రెస్పాన్స్ టైమ్**
- **తెలంగాణ పోలీస్ వ్యవస్థ, యాప్‌లపై హ్యాకర్ల అటాక్**
- **పునరుద్ధరణ లేదు.. ఆడిటింగ్‌తో కాలయాపన**




ఆరునెలల క్రితందాకా శాంతి భద్రతలకు చిరునామాగా ఉన్న తెలంగాణలో ఒక్కసారిగా పరిస్థితి అదుపుతప్పినట్టు కనిపిస్తున్నది. పేట్రేగిపోతున్న సైబర్ ముఠాలు, ఏకంగా ఐపీఎస్‌ల కుటుంబసభ్యుల నుంచే దోపిడీలు.. చెలరేగుతున్న హంతకులు, ఒక్క జూన్ నెలలోనే 26 హత్యలు, మత ఘర్షణలు, డ్రగ్స్ ముఠాలు, దారిదోపిడీ, చైన్‌స్నాచింగులు ఇలా ఎన్నో నేరాలూ-ఘోరాలు. హోంశాఖకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడం, ప్రస్తుతం బాధ్యతల్లో ఉన్న పోలీసు ఉన్నతాధికారులు విఫలం కావడం, వ్యవస్థాగత సమీక్షలను పక్కనబెట్టడం, శాంతిభద్రతల పరిరక్షణపై క్రమంతప్పకుండా చేయాల్సిన పనులు చేయకపోవడం ఇందుకు కారణాలని సీనియర్ ఐపీఎస్‌లు విశ్లేషిస్తున్నారు. పోలీసు విభాగంపై సర్కారుకు పట్టుతప్పినట్టు కనిపిస్తున్నదని పోలీస్ స్టేషన్లలోనే సెటిల్‌మెంట్లు, భూదందాలు జరుగుతున్నాయని, ఈ ఏడాది ఏసీబీ అధికారులు నమోదుచేసిన కేసుల్లో 20కి పైగా పోలీసులవే ఉండగా దాదాపు 35 మంది వరకు పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా › 12వ పేజీలో